# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరిచిన అంశములను చర్చించుటకుగాను **ది.22-12-2014 సోమవారము ఉదయం గం.11.00లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జ్,
విజయవాడ, తేది: 19-12-2014. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/188- ది.24-11-2014 సోమవారము ఉదయం గం.11.00లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/189- విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యంలో ఉన్న డా. కె.ఎల్.రావ్ హెడ్ వాటర్ వర్క్స్, నీటి సరఫరా విభాగము మరియు పబ్లిక్ హెల్త్ (శానిటేషన్) సెక్షన్ నిర్వాహణకు స్టేబుల్ బ్లీచింగ్ పౌడర్ ప్రతి నిత్యము అవసరమైయున్నది. ఒక సంవత్సర కాల నిర్వాహణకు సుమారు 180 మెట్రిక్ టన్నుల బ్లీచింగ్ పౌడర్ అవసరమైయున్నది.

సదరు ఒక సంవత్సర కాలమునకు అవసరమైన స్టేబుల్ బ్లీచింగ్ పౌడర్ సరఫరా మరియు స్టేబుల్ బ్లీచింగ్ పౌడర్ నిర్వాహణ చార్జీలు నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.37,08,500/-లు అవసరమైయున్నది. ఈ పని యొక్క ఖర్చును 2014-15 బడ్జెట్ 48వ పేజీలో వాటర్ సప్లయి నిర్వాహణ నిమిత్తము కేటాయించబడిన రూ.8.16 కోట్ల నుండి చేపట్టవచ్చును.

కావున నగరపాలక సంస్థకు ఒక సంవత్సర కాలమునకు i.e., Jan.2015 నుండి అవసరమైయున్న 180 మెట్రిక్ టన్నుల స్టేబుల్ బ్లీచింగ్ పౌడర్ నిర్వహణ చార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.37,08,500/-లకు పరిపాలన మంజూరు చేయు నిమిత్తము స్థాయీ సంఘము వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ6 - 155644/2014)

3/190- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన మాచవరంలోని **ODA షాపింగ్ కాంప్లెక్సులో** లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారులకు 3 సం.ల లీజుకాలము పూర్తి అగుచున్నందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు / షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, మరియు సదరు 4 షాపుల లీజుదారులు మరియొక 3 సంవత్సరములు లీజు కాలపరిమితి పొడిగించవలసినదిగా కోరినందున జి.ఓ.ఆర్.టి. నెం.535 ఎం.ఎ ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి. నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరియొక మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు

వారి సూచన చదవట్మమైనది.

| Sl. No. | Shop No. | Extent of Shop Sq.ft | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhan-cement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 | 54.12 | SRI V.SRINIVASA RAO | 01-01-2009 | 31-12-2014 | 01-01-2015 to 31-12-2017 | 506 | 675 |
| 2 | 2 | 54.12 | SRI B.VENKATESWARA RAO | 01-01-2009 | 31-12-2014 | 01-01-2015 to 31-12-2017 | 506 | 675 |
| 3 | 3 | 54.12 | SRI B.VENKATESWARA RAO | 01-01-2009 | 31-12-2014 | 01-01-2015 to 31-12-2017 | 506 | 675 |
| 4 | 4 | 54.12 | SRI B.VENKATESWARA RAO | 01-01-2009 | 31-12-2014 | 01-01-2015 to 31-12-2017 | 506 | 675 |

(Rc.N5-131916/2013)

4/191- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అజిత్‌సింగ్ నగర్ యం.కె. బేగ్ షాపింగ్ కాంప్లెక్స్ నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారురాలి 3 సం.ముల లీజు కాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ముల లోపున వుండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపును మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి. నెం.535 ఎం.ఏ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి. నెం.791 ఎం.ఏ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరియొక మూడు సం.ముల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవట్మమైనది.

| Sl. No. | Shop No. | Extent of Shop in Sq.ft. | Name of Lessee (Sarvasri) | Lease Starting dt. | Present Lease expiry dt. | Lease Period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhance-ment Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 10 | 60 | M. LAKSHMI | 01-10-2010 | 30-09-2013 | 01-10-2013 | 150 | + 50 = 200 |

(Rc.N3-134855 / 2014)

5/192- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 26A వార్డు నందు అసెస్మెంటు నెం.25990 (పాతది) 212403 (క్రొత్తది) గల B.V.R. షాపింగ్ మాల్స్ (P) లిమిటెడ్ గల ఆస్థికి మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీమతి పొట్లూరి సాయి పద్మగారు తన అర్జీ నందు కాంప్లెక్స్ నందు సివరేజ్ ట్రీట్‌మెంటు ప్లాంటును ఏర్పాటు చేసుకున్నట్లుగాను మరియు రెయిన్ వాటర్ హార్వెస్టను కూడా కిలిగి ఉన్నందున ప్రభుత్వం వారు జారీ చేయబడిన G.O.Ms.No.168 నందలి క్లాజ్-22 ఉత్తర్వుల ప్రకారం ఆస్థి పన్ను నందు 10% (పది శాతం) మినహాయింపు ఇవ్వవలసిందిగా కోరుచూ అర్జీ దాఖలు చేసియున్నారు.

సదరు ఆస్థికి నగరపాలక సంస్థ M/s. B.V.R. Malls Pvt. Ltd., పేరున ది.01-04-2014 నుండి అసెస్మెంటు నెం.25990 (పాతది) 212403 (క్రొత్తది) గా రూ.31,05,626/-లు అర్ధ సంవత్సరమునకు పన్ను విధించుట జరిగినది.

సదరు అర్జీని పరిశీలించి రిమార్కుల కొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-III గారిని కోరగా B.V.R. షాపింగ్ మాల్స్ నందలి బేస్‌మెంటు 3 నందు 50 KL కెపాసిటీ గల (STP) సివరేజ్ ట్రీట్‌మెంటు ప్లాంటు నిర్మించుకొని దానిని రీసైక్లింగ్ పద్ధతిన తిరిగి టాయిలెట్స్ నందు, మరియు చిల్లింగ్ ప్లాంట్‌ల కొరకు వాడుకొనుచున్నట్లుగా తెలియచేస్తూ, అంతే కాకుండా (RWHS) రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు కూడా సదరు బిల్డింగ్ నందు కలదని వారి రిమార్కుల నందు తెలిపినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే జారీ చేయబడిన G.O.Ms.No.168 నందలి క్లాజ్-22 ప్రకారం సివరేజ్ ట్రీట్‌మెంటు ప్లాంటు ఏర్పాటు చేసుకుని ఆ నీటిని రీసైక్లింగ్ పద్ధతిన తిరిగి వాడుకొనటమే కాకుండా, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సదుపాయము గల మాల్స్‌కు వారి యొక్క ఆస్థిపన్ను నందు 10% రిబేటు ఇచ్చే అవకాశము కలదు.

కావున పైన తెల్పిన విధంగా సదరు అసెస్మెంటు నెం.25990 (పాతది) 212403 (క్రొత్తది) గల B.V.R. షాపింగ్ మాల్స్ (P) లిమిటెడ్ వారికి ఆస్థిపన్ను విధించిన తేదీ ది.01-04-2014 లగాయతు రూ.31,05,626/- లు అందు 10% అనగా రూ.3,10,563/- లు మినహాయింపు ఇచ్చు విషయములో ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. (Rc.A10-143533/14)

6/193- 13వ ఆర్థిక ప్రణాళిక సంఘం లో CDMA వారు వారి ప్రొసీడింగ్స్ నెం.6267 / 2010 / RJY / H3, Dt.29-09-2014 ద్వారా ఈ వర్కునకు అనగా 29వ డివిజను నందు జోజినగర్ అవుట్‌ఫాల్ డ్రయిన్ పొడిగింపు పనికి 2013-14 సంవత్సరమునకు అనుమతి ఇచ్చియున్నారు. ఈ ఎస్టిమేటును SSR 2014-15 రేట్లతో తయారుచేయగా రూ.25.00 లక్షలతో అంచనా విలువగా వచ్చినది.

ఈ వర్కునకు స్టాండింగ్ కమిటీ వారి ముందస్తు అనుమతికి లోబడి గౌరవనీయులైన మేయరు గారు ముందుగా టెండర్లు పిలుచుటకు అనుమతి మంజూరు చేసియున్నారు.

అందువలన రూ.25.00 లక్షలతో అంచనా విలువగా వచ్చిన ఈ వర్కునకు పరిపాలనా ఆమోదము కొరకు మేయరు గారు ముందస్తుగా ఇచ్చిన అనుమతిని స్టాండింగ్ కమిటీ వారికి రాటిఫికేషను నిమిత్తము ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.నెం.E6-150384/2014)

7/194- శ్రీమతి కె.శైలజరాణి, ఆర్.జి.యమ్. వారు ది.26-09-2014న గల అర్జీ నందు వారికి "G2 P1 L1 with 38 weeks pregnancy with post C/s, LSCS" చికిత్స నిమిత్తము కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, విజయవాడ నందు ది.20-08-2014 నుండి ది.23-08-2014 వరకు హాస్పటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.49,764/- రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No.1127/MR/G6II/13, Dt.12-11-2014 నందు శ్రీమతి కెశైలజరాణి, ఆర్.జి.యమ్.కు రూ.15,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.15,000/-లను (పదిహేను వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీమతి కెశైలజరాణి, ఆర్.జి.యమ్. వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C4-143518/2014).

8/195- శ్రీ పి. శ్రీనివాసరావు, వర్కు ఇన్స్పెక్టరు ది.08-08-2014న గల అర్జీనందు తను హృద్రోగమునకు ప్రవీణ్ కార్డియాక్ సెంటర్, విజయవాడ నందు ది.22-01-2014 నుండి ది.08-07-2014 వరకు ఔట్‌పేషెంటుగా చికిత్స చేయించు కొనినందున వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.7,582/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి. నెం.927 / MR/ G6-II/14, తేది.27-11-2014 నందు శ్రీ పి. శ్రీనివాసరావు, వర్కు ఇన్స్పెక్టరుకు వైద్య ఖర్చుల క్రింద రూ.7,582/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్. నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.7,582/-లను (ఏడు వేల ఐదువందల ఎనభై రెండు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ పి. శ్రీనివాసరావు, వర్కు ఇన్స్పెక్టరుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C5-137067/2014).

9/196- శ్రీ బి.శివ శంకర కుమార్, సీనియర్ అసిస్టెంటు ది.10-10-2014న గల అర్జీ నందు తన భార్య అయిన శ్రీమతి బి. నాగలక్ష్మి "Ca.Urinary Bladder" కు సిటీ క్యాన్సర్ సెంటరు, విజయవాడ నందు ది.18-08-2014 నుండి ది.11-09-2014 వరకు ఇన్‌పేషెంటుగా చికిత్స చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.1,07,104/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి. హైదరాబాదు వారు వారి యొక్క లేఖ L.Dis No.37138(1)/ MA-C/2014, తేది.24-11-2014 నందు శ్రీమతి బి.నాగలక్ష్మి వైద్య ఖర్చుల క్రింద రూ.1,07,104/-లు శ్రీ బి.శివ శంకర కుమార్, సీనియర్ అసిస్టెంటుకు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్. నెం.403, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి. హైదరాబాదు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,07,104/-లను (ఒక లక్షా ఏడువేల ఒక వంద నాలుగు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ బి.శివ శంకర కుమార్, సీనియర్ అసిస్టెంటుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-149424/2014).

10/197- శ్రీ టి.జయరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ గారు తన అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము "Type-2 DM CHOLIDLIDOCHOLITHIASIS OBSTRUCTIVE JAUNDICE WITH CHOLANGITIS SEPSIS AKI HYPONATREMIA ERCP CBR") సతీష్ గ్యాస్ట్రో లివర్ సెంటర్, సూర్యారావుపేట, విజయవాడ నందు ది.16-04-2014 నుండి ది.23-04-2014 వరకు చికిత్స పొందుట వలన రూ.1,24,823/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తమును రియింబర్సుమెంటుగా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్

బిల్లులను దాఖలు పరచినారు. సదరు బిల్లులను స్క్రూటిని నిమిత్తము డి.యం.యి. ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి పంపగా వారి లేఖ నెం.L.Dis.35927(1)/MA-B/2014, Dt.04-11-2014 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,00,000/-లుగా సిఫార్సు చేయడమైనది.

కావున, సదరు మొత్తము రూ.1,00,000/-లు శ్రీ టి.జయరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F2-143218/2014).

11/198- ది.14-04-2013వ తేదీన మరణించిన చేబత్తిన భీమయ్య, ఆర్.జి.యమ్.కి వారి భార్య అయిన శ్రీమతి చేబత్తిన సుశీల గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004424/F.P/P.2/2014-15, తేది.05-11-2014 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పించను లాభములను మరియు మరణించిన చేబత్తిన భీమయ్య, ఆర్.జి.యమ్. వారి కుమారులు అయిన శ్రీసిహెచ్.ఆదినారాయణకు 2వ భాగమును రూ.78,327/-లను, శ్రీసిహెచ్.రాముడుకు 3వ భాగమును రూ.78,327/-లను మరణ పారితోషికము నుండి చెల్లించుటకు సిపార్సు చేసినారు.

1) కుటుంబ పించను రూ.7,220/-ల చొప్పున ది.15-04-2013 నుండి,
2) మరణ పారితోషికము శ్రీమతి చేబత్తిన సుశీలకి 1వ భాగమునురూ.78,327/-లు ఒకే మొత్తము గాను,
3) మరణ పారితోషికమును శ్రీ చేబత్తిన భీమయ్య, ఆర్.జి.యమ్. కుమారులు అయిన శ్రీ సి.హెచ్. ఆదినారాయణకు 2వ భాగమును రూ.78,327/-లను, శ్రీ సి.హెచ్. రాముడుకు 3వ భాగమును రూ.78,327/-లను ఒకే మొత్తము గాను,
4) కుటుంబ పింఛను రూ.7,220/- పింఛను దారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది.14-04-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:15-04-2020 నుండి నెలకు రూ.4,332/-లు చొప్పున శ్రీమతి చేబత్తిన సుశీల, W/o లేటు చేబత్తిన భీమయ్య, ఆర్.జి.యమ్.కు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి చేబత్తిన సుశీల, W/o లేటు చేబత్తిన భీమయ్య, ఆర్.జి.యమ్.కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆపీసు సూచన చదవడమైనది. (Rc.C11-124478/2014)

12/199- ది.30-06-2014న రిటైరు అయిన శ్రీమతి ధనాల అప్పల నరసమ్మ, రిటైర్డు పి.హెచ్.వర్కర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.M.C / 0043422 / SP / P-2 / 2014-15, తేది.05-11-2014 నందు ఈ దిగువ తెల్పిన పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,770/-ల చొప్పున ది.01-07-2014 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.4,97,508/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను రూ.8,770/-లు చొప్పున పింఛనుదారు మరణించిన తదుపరి 7 లేక 5 సంవత్సరముల వరకు లేదా ది.30-06-2019 వరకు ఆ తదుపరి ది.01-07-2019 నుండి నెలకు రూ.5,262/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున సదరు పింఛను లాభములు శ్రీమతి ధనాల అప్పల నరసమ్మ, రిటైర్డు పి.హెచ్. వర్కర్‌నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-113356/2014)

13/200- ది.30-06-2014న రిటైరు అయిన శ్రీమతి కొరగాని మేరి, రిటైర్డు పి.హెచ్.వర్కర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.M.C / 004434 /SP/P-2/ 2014-15, తేది.17-11-2014 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,075/-ల చొప్పున ది.01-07-2014 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.4,58,090/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.8,075/-లు చొప్పున పింఛనుదారు మరణించిన తదుపరి 7 లేక 5 సంవత్సరముల వరకు లేదా ది.30-06-2019 వరకు ఆ తదుపరి ది.01-07-2019 నుండి నెలకు రూ.4,845/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున సదరు పింఛను లాభములు శ్రీమతి కొరగాని మేరి, రిటైర్డు పి.హెచ్. వర్కర్‌నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-143074/2014)

14/201- ది.30-06-2014న రిటైరు అయిన శ్రీ భూతపాటి యేసు, రిటైర్డు పి.హెచ్.వర్కర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.M.C / 004433 /SP/P-2/ 2014-15, తేది.17-11-2014 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,525/-ల చొప్పున ది.01-07-2014 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.4,83,615/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.8,525/-లు చొప్పున పింఛనుదారు మరణించిన తదుపరి 7 లేక 5 సంవత్సరముల వరకు లేదా ది.30-06-2019 వరకు ఆ తదుపరి ది.01-07-2019 నుండి నెలకు రూ.5,115/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున సదరు పింఛను లాభములు శ్రీ భూతపాటి యేసు, రిటైర్డు పి.హెచ్. వర్కర్‌నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-128127/2014)

15/202- ది.11-12-2013న చనిపోయిన పి.హెచ్. వర్కరు శ్రీ డి.దాసు గారి భార్య శ్రీమతి డి.మేరి కుమారులు శ్రీ డి.రాజు మరియు శ్రీ డి. ఆంథోని గార్లకు ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలిపట్నం వారి లేఖ నెం.S.A.M.C / 004432 / FP / P-2 / 2014-15, తేది.17-11-2014 మూడు లేఖల నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1) పదవీ మరణ పారితోషికములు రూ.4,10,319/-లు మూడు సమాన వాటాలుగా ఒక్కొక్కరికి రూ.1,36,773/-ల చొప్పున పైన తెలిపిన ముగ్గురకు చెల్లించవలయును.
2) కుటుంబ పింఛను నెలకు రూ.7,850/-లు చొప్పున ది.12-12-2013 నుండి తదుపరి 7 లేక 5 సంవత్సరముల వరకు లేదా ది.11-12-2020 వరకు ఆ తదుపరి ది.12-12-2020 నుండి నెలకు రూ.4,710/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు శ్రీ డి.దాసు గారి భార్య శ్రీమతి డి.మేరి గారికి చెల్లించవలయును.

కావున సదరు కుటుంబ పింఛను లాభములు చనిపోయిన పి.హెచ్. వర్కరు శ్రీ డి.దాసు గారి భార్య శ్రీమతి డి. మేరి గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-117089/2014)

16/203- ది.16-03-2014న చనిపోయిన పి.హెచ్. వర్కరు శ్రీమతి కసింకోట పద్మకుమారి గారి భర్త శ్రీ వడ్డాది శ్రీనివాస రావు మరియు వారి కుమారులు శ్రీ వి.సతీష్, శ్రీ వి.నరేష్ మరియు శ్రీ వి. కిషోర్ గార్లకు ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.M.C / 004435 / FP / P-2 / 2014-15, తేది.17-11-2014 నాలుగు లేఖల నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1) పదవీ మరణ పారితోషికములు రూ.4,16,428/-లు నాలుగు సమాన వాటాలుగా ఒక్కొక్కరికి రూ.1,04,107/-ల చొప్పున పైన తెలిపిన నలుగురకు  చెల్లించవలెను.
2) కుటుంబ పింఛను నెలకు రూ.8,075/-లు చొప్పున ది.17-3-2014 నుండి తదుపరి 7 లేక 5 సంవత్సరముల వరకు లేదా ది.16-3-2021 వరకు ఆ తదుపరి ది.17-3-2021 నుండి నెలకు రూ.4,845/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు శ్రీమతి కసింకోట పద్మకుమారి గారి భర్త శ్రీ వడ్డాది శ్రీనివాస రావు గారికి చెల్లించవలయును.

కావున సదరు కుటుంబ పింఛను చనిపోయిన పి.హెచ్. వర్కరు శ్రీమతి కసింకోట పద్మకుమారి గారి భర్త శ్రీ వడ్డాది శ్రీనివాస రావు గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-128339/2014)

17/204- ది.31-07-2013వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీయస్.ఎ. అజీజ్, ఆఫీసు సబార్డినేట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA. No.MC/ 004198 / S.P/13-14/P.2/2014-15, తేది.17-11-2014 నందు ఈ దిగువ తెల్పిన రివైజుడు గ్రాట్యూటీ లాభములను సిపార్సు చేసినారు.

1) గ్రాట్యూటీ ప్రస్తుతము ఆథరైజ్ చేసినది రూ.4,72,742/-లు గతములో ఆథరైజ్ చేసినది రూ.4,28,142/-లు, ఇంకనూ మిగిలిన మొత్తము రూ.44,600/-లు.

కావున సదరు రివైజుడు గ్రాట్యూటీ లాభములను శ్రీ యస్.ఎ. అజీజ్, రిటైర్డ్ ఆఫీసు సబార్డినేట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆపీసు సూచన చదవడమైనది. (Rc.C11-118523/2013)

18/205- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క  నవంబరు, 2014 నెలతో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీనషర్ (జనరల్) గారికి,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి మరియు అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

## ది.22-12-2014న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్మన్ గారి ఆమోదముతో కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

19/206- విజయవాడ నగరపాలక సంస్థ శానిటరీ స్టోర్సు విభాగానికి 70,000 నెంబర్లు కొబ్బరి చీపుర్లు మరియు 13,000 నెంబర్ల బాణాకర్రలు సప్లై చేయుటకుగాను ది.22-9-2014న పత్రికా ప్రకటన ద్వారా "ఈ ప్రొక్యూర్‌మెంటు" టెండర్లు పిలువడమైనది. సదరు మొత్తము అంచనా విలువ రూ. 26.69 లక్షలు.

సదరు మెటీరియల్స్ సప్లై చేయుటకుగాను నాలుగు ఫరములు టెండరు నందు పాల్గొనడమైనది. టెక్నికల్ బిడ్ నందు కేవలం ఒకేఒక్క టెండరుదారుడు మెస్సర్స్ పద్మజా బ్రూమ్‌స్టిక్స్ మ్యాన్యుఫ్యాక్చరర్స్,పశ్చిమ గోదావరి జిల్లా వారు అర్హాత సాధించియున్నారు. టెండరునందు మొత్తము ధర రూ.20.68 లక్షలకు నమోదు చేసియున్నారు. సదరు ధర ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యు కన్నా 22.12% శాతము తక్కువ.

కావున తక్కువ టెండరుదారుడైన మెస్సర్స్ పద్మజా బ్రూమ్‌స్టిక్స్ మ్యాన్యుఫ్యాక్చురర్స్ వారి టెండరును ఆమోదించుటకుగాను మరియు 70,000 చీపుళ్లు, 13,000 బాణాకర్రలు కొరకుగాను రూ. 20.68 లక్షలు మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-131533/2014)

20/207- ది.30-06-2014న పదవీ విరమణ శ్రీమతి కర్నాటి నాగేంద్రమ్మ, రిటైర్డు పి.హెచ్.వర్కర్ కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.M.C/ 004440/SP/P-2/2014-15, తేది.06-12-2014 నందు ఈ దిగువ తెల్పిన పింఛను లాభములను సిఫార్సు చేసినారు :

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,525/-ల చొప్పున ది.01-07-2014 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.4,83,615/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.8,525/-లు చొప్పున పింఛనుదారు మరణించిన తదుపరి 7 సంవత్సరముల వరకు లేదా ది.30-06-2019 వరకు ఏది ముందయితే అంత వరకు, ఆ తదుపరి ది.01-07-2019 నుండి నెలకు రూ.5,115/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పింఛను లాభములను శ్రీమతి కర్నాటి నాగేంద్రమ్మ, రిటైర్డు పి.హెచ్. వర్కర్‌నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-154748/2014)

21/208- ది.30-06-2014న తేదీన పదవీ విరమణ చేసిన శ్రీమతి మీసాల వెంకాయమ్మ, రిటైర్డు పి.హెచ్.వర్కర్ కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.M.C/ 004443/SP/P-2/2014-15, తేది.06-12-2014 నందు ఈ దిగువ తెల్పిన పింఛను లాభములను సిఫార్సు చేసినారు :

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,525/-ల చొప్పున ది.01-07-2014 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.4,83,615/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.8,525/-లు చొప్పున పింఛనుదారు మరణించిన తదుపరి 7 సంవత్సరముల వరకు లేదా ది.30-06-2019 వరకు ఏది ముందయితే అంత వరకు, ఆ తదుపరి ది.01-07-2019 నుండి నెలకు రూ.5,115/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పింఛను లాభములను శ్రీమతి మీసాల వెంకాయమ్మ, రిటైర్డు పి.హెచ్. వర్కర్‌నకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-156132/2014)

22/209- ది.30-10-2014వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీ యమ్. ఏసుపాదం, రిటైర్డు మీటర్ బోయ్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ. నెం.M.C/004437/SP/P-2/2014-15, తేది.06-12-2014 నందు ఈ దిగువ తెల్పిన పింఛను లాభములను సిఫార్సు చేసినారు :

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,300/-ల చొప్పున ది.01-11-2014 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.4,70,844/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.8,300/-లు చొప్పున పింఛనుదారు మరణించిన తదుపరి 7 సంవత్సరముల వరకు లేదా ది.18-10-2019 వరకు ఏది ముందయితే అంత వరకు, ఆ తదుపరి ది.19-10-2019 నుండి నెలకు రూ.4,980/-లు చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పింఛను లాభములను శ్రీ యమ్. ఏసుపాదం, రిటైర్డు మీటర్ బోయ్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-148512/2014)

23/210- ది.11-09-2013వ తేదీన చనిపోయిన శ్రీమతి కె.సీత, స్వీపర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ. నెం.M.C/004441/RG/P-2/2014-15, తేది.06-12-2014 నందు ఈ దిగువ తెల్పిన మరణ పారితోషిక లాభములను వారి కుమారుడు అయిన శ్రీ వై.రవికుమార్‌కి సిఫార్సు చేసినారు :

1) మరణ పారితోషికము రూ.4,22,080/-లు ఒకే మొత్తముగాను,

కావున సదరు పారితోషికమును శ్రీ వై.రవికుమార్, M/o. శ్రీమతి కె.సీత, మరణించిన స్వీపర్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-137355/2014)

24/211- ది.02-01-2014వ తేదీన చనిపోయిన శ్రీమతి ఎ.మరియమ్మ, ఆఫీసు సబార్డినేట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ. నెం.M.C/004442/RG/P-2/2014-15, తేది.06-12-2014 నందు ఈ దిగువ తెల్పిన మరణ పారితోషిక లాభములను వారి కుమారుడు అయిన శ్రీ ఎ.శ్రీనివాస రావుకి సిఫార్సు చేసినారు :

1) మరణ పారితోషికము రూ.1,78,389/-లు ఒకే మొత్తముగాను,

కావున సదరు పారితోషికమును శ్రీ ఎ.శ్రీనివాస రావు, M/o. శ్రీమతి ఎ.మరియమ్మ, మరణించిను ఆఫీసు సబార్డినేట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-127976/2014)

25/212- శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డు అసిస్టెంట్ ఇంజినీర్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు తన భార్యకు ట్రీట్‌మెంట్ నిమిత్తము ది.09-10-2014 నుండి ది.10-10-2014 వరకు డా.రమేష్ కార్డియాక్ & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లిమిటెడ్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "CAD, AWMI-CAG+PTCA" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,62,233/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు

బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis.No.39015(1)/MA-A/2014, dt.28-11-14 నందు శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డు అసిస్టెంట్ ఇంజినీర్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.93,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15-03-2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-05-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.93,000/-లను (తొంభై మూడు వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ వి.అబ్దుల్ రహీమ్, రిటైర్డు అసిస్టెంట్ ఇంజినీర్ విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-152220/2014)

26/213- శ్రీ వేమూరి బిక్షాలు, రిటైర్డు గార్డినరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.25-11-2013 నుండి ది.02-12-2013 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము లత సూపర్ స్పెషాలిటీస్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "Diabetes Mellitus Type-II, Metabolic Acidosis, Acute over Chronic Kidney Disease" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.7,936/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.924/MR/G6II/13, dt.12-11-2014 నందు శ్రీవేమూరి బిక్షాలు, రిటైర్డు గార్డినరుకువిజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.7,936/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.7,936/-లను (ఏడు వేల తొమ్మిది వందల ముప్పైఆరు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీవేమూరి బిక్షాలు, రిటైర్డు గార్డినరుకు విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-139018/2014)

27/214- శ్రీకె.వెంకటేశ్వరరావు, రిటైర్డు వాచ్‌మెన్ నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు తన ట్రీట్‌మెంట్ నిమిత్తము ది.08-09-2014 నుండి ది.13-09-2014 వరకు డా.రమేష్ కార్డియాక్ & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (ప్రై) లిమిటెడ్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "Atherosclerotic Heart Disease, Actue Anterior Wall MI, Moderate LV Systolic Dysfunction, Sys Hypertension" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,08,000/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis.No.37308(1)/MA-B/2014, dt.09-12-14 నందు

శ్రీ కె.వెంకటేశ్వరరావు, రిటైర్డు వాచ్‌మెన్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,08,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15-03-2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-05-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.1,08,000/-లను (ఒకలక్షా ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ కె.వెంకటేశ్వరరావు, రిటైర్డు వాచ్‌మెన్ విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-146419/2014)

28/215- శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.13-02-2014 నుండి 21-07-2014 వరకు “CAD Acute Inferior Wall Myocardial Infraction” ట్రీట్‌మెంటు నిమిత్తము హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ నందు అవుట్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియయపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.6,740/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పుటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.925/MR/G6-II/13, తేది.12-11-2014 నందు శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.6,740/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పుటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.6,740/-లను (ఆరు వేల ఏడు వందల నలభై రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతికోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C24-135534/2014)

29/216- శ్రీ ఎ.వి.ప్రసాదరావు (కోడ్ నెం.3819), జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారు ది:17-07-2014 గల అర్జీ నందు వారు ది.01-07-2014 నుండి 10-07-2014 వరకు “Consultation, 1 Root canal Therapies (Teeth#26) and 5 units Fixed metal ceramic bridge (teeth # 23 24 25 26)” ట్రీట్‌మెంటు ఆపిల్ డెంటల్ కేర్ హాస్పిటల్, విజయవాడ నందు చేయించుకొనియున్నానని తెలియజేయుచూ, అందు నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.10,300/-లను

మెడికల్ రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుచూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ మరియు హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.33/GDCH/Actt/2014, తేది.24-09-2014 నందు శ్రీ ఎ.వి.ప్రసాదరావు, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ మరియు హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ ఎ.వి.ప్రసాదరావు, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C24-132255/2014)

30/217- శ్రీ బి.శివ శంకర కుమార్, సీనియర్ అసిస్టెంటు ది.25-09-2014న గల అర్జీనందు తన భార్య అయిన శ్రీమతి బ.నాగలక్ష్మి "Ca.Urinary Bladder"కు సిటీ క్యాన్సర్ సెంటరు, విజయవాడ నందు ది.06-06-2014 నుండి ది.16-08-2014 వరకు ఇన్‌పేషెంటుగా చికిత్స చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.1,73,862/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి.హైదరాబాదు వారు వారి యొక్క లేఖ L.Dis No. 36773(1) / MA-C/2014, తేది.20-11-2014 నందు శ్రీమతి బి.నాగలక్ష్మి వైద్య ఖర్చుల క్రింద రూ.1,73,862/-లు శ్రీ బి.శివ శంకర కుమార్, సీనియర్ అసిస్టెంటుకు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్.నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిపార్సు చేసినారు.

కావున, ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి.హైదరాబాదు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,73,862/-లను (ఒక లక్షా డెబ్బై మూడు వేల ఎనిమిది వందల అరవై రెండు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ బి.శివ శంకర కుమార్, సీనియర్ అసిస్టెంటుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-147094/2014).

31/218- విజయవాడ మునిసిపాలిటి వారు 1976 సంవత్సరములో అజిత్‌సింగ్‌నగర్‌లో గల L.P.No.47/74 నందు మురికివాడల నివాసులను తొలగించి, పునరావాసము కల్పించిన మీదట సదరు లే-అవుట్ నందు గల ఖాళీ స్థలము 6,376 చ.గ.లలో స్కూలు ఏర్పాటు చేయు నిమిత్తము శ్రీ రామకృష్ణ సమితి వారికి సంవత్సరమునకు లీజు మొత్తము రూ.400/-లు చెల్లించు పద్ధతిపై, 25 సంవత్సరములు కాలమునకు లీజుకు కేటాయించుట జరిగినది. శ్రీ రామకృష్ణ సమితి వారు, సదరు స్థలములో భవనములు నిర్మాణము చేసుకొని ది.12-06-1977 నుండి స్కూలు ప్రారంభించుట జరిగినది. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము లీజు కాలము ది.12-06-1977 నుండి ది.11-06-2002 వరకు 25 సంవత్సరములు అమలులో ఉన్నది.

ది.11-06-2002 తేదితో 25 సంవత్సరములు లీజు కాలపరిమితి ముగిసినందున ది.29-09-2002న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.372 ప్రకారము మరియొక 3 సంవత్సరములు అనగా ది.12-06-2002 నుండి ది.11-06-2005 వరకు సంవత్సరమునకు లీజు మొత్తము రూ.25,000/-లు చొప్పున చెల్లించు పద్ధతిపై లీజు కాలపరిమితి పొడిగించడమైనది.

శ్రీ రామకృష్ణ సమితివారు సంవత్సరమునకు రూ.25,000 లు లీజు సొమ్ము చెల్లించుటకు స్కూలు మేనేజ్‌మెంటు వారికి భారమగునని కనుక, తగ్గించవలసినదిగా కోరిన మీదట, సదరు విషయమును స్థాయీ సంఘమువారి ముందుంచగా, ది.15-10-2008న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.237 ప్రకారము ది.12-06-2002 నుండి ది.11-06-2005 వరకు పొడిగించిన కాలమునకు సంవత్సరమునకు లీజు మొత్తము రూ.25,000 లు నుండి రూ.4,000 లకు తగ్గించడమైనది.

లీజు కాలపరిమితి ది.11-06-2005 తేదితో 3 సంవత్సరములు పూర్తి అయినందున ది.12-06-2005 నుండి ది.11-06-2008 వరకు 33 1/3% చొప్పున (4,000 + 1,333 = 5,333) పెంపుదల చేయడమైనది. తదుపరి ది.11-06-2008 తేదితో లీజు కాలపరిమితి 3 సంవత్సరములు ముగిసినందున మరియొక 3 సంవత్సరములు ది.12-6-2008 నుండి ది.11-6-2011 వరకు 33 1/3% చొప్పున (5,333 + 1,778 = 7,111) పెంపుదల చేయుట జరిగినది.

వివేకానంద సెంటినరి పాఠశాలకు కేటాయించిన స్థలము ప్రస్తుత మార్కెట్ విలువ చాలా ఎక్కువగా ఉన్నప్పటికినీ, సదరు స్థలములో పాఠశాల నిర్వహించుచున్నందున ది.24-11-2010న స్థాయీ సంఘము వారి తీర్మాను నెం.75 ప్రకారము లీజు కాలము మరియొక 3 సంవత్సరములు ది.12-6-2011 నుండి ది.11-6-2014 వరకు పొడిగించుచూ సంవత్సరమునకు లీజు మొత్తము రూ.1,50,000/-లుగా పెంపుదల చేయుట జరిగినది. అప్పటి నుండి సదరు లీజుదారుడు పెంచిన రేటు ప్రకారము ది.12-6-2011 నుండి అద్దె బకాయిలు చెల్లించుట లేదు. ప్రస్తుతము వరకు సదరు లీజుదారుడు రూ.4,50,000లు అద్దె బకాయిలు చెల్లించవలసియున్నది.

ప్రభుత్వము వారు 25 సంవత్సరములు లీజు కాల పరిమితి పూర్తి అయిన లీజులను ముగించి, ఆక్షన్ పద్ధతిపై క్రొత్తగా కేటాయింపులు నిర్వహించవలసినదిగాను, ప్రస్తుత లీజుదారులకు తదుపరి లీజు కొనసాగింపు విషయముపై ప్రభుత్వమువారికి ఎటువంటి ప్రతిపాదనలు పంపరాదని స్పష్టముగా తెలియజేయుచూ ప్రభుత్వము వారు G.O.No.120, తేది.31-3-2011న ఉత్తర్వులు జారీ చేసినారు.

సదరు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము శ్రీ రామకృష్ణ సమితి వారికి లీజుకు ఇచ్చిన స్థలము 25 సంవత్సరములు దాటినందున సదరు విషయమును స్థాయీ సంఘము వారి ముందుంచగా ది.28-2-2014న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1642 నందు వివేకా సెంటినరి స్కూలు వారికి లీజుకు యిచ్చిన స్థలమును తిరిగి స్వాధీనము చేసుకొనవలసినదిగా తీర్మానము చేయుట జరిగినది.

సదరు తీర్మానమును అనుసరించి, చర్యలు తీసుకొనుటకు ముందుగా సదరు లీజుదారుల నుండి అనేక పర్యాయములు వచ్చిన అర్జీలను పురస్కరించుకొని మరియు సదరు లీజు స్థలము పాఠశాల నిర్వహణ కొరకై, మరియు పేదలకు అందుబాటులో ఉండే విధముగా ప్రభుత్వ పాఠశాలలు మాదిరిగానే నిర్వహించబడుచున్నందున, సదరు పాఠశాలకు ప్రభుత్వము వారి గ్రాంటు కూడా అందుచున్నందున, వారి అర్జీలపై తగిన చర్య తీసుకొనుటకుగాను ది.06-08-2014న సదరు లీజుదారులైన శ్రీ రామకృష్ణ సమితి వారిని వ్యక్తిగత విచారణకు హాజరుకావలసినదిగా తెలియజేయుట జరిగినది. కాని, అదే రోజున కౌన్సిల్ సమావేశము నిర్వహించినందున సదరు వ్యక్తిగత విచారణ వాయిదా వేయబడినది.

ది.06-08-2014న జరిగిన కౌన్సిల్ సమావేశము నందే సదరు పై పేర్కొన్న స్కూల్ వారికి లీజు కొనసాగించవలసినదిగా ప్రతిపాదిస్తూ, శ్రీ పిన్నంరాజు త్రిమూర్తిరాజు, 46వ వార్డు మెంబర్ వారిచే అంశము ప్రవేశపెట్టబడిన మీదట, కౌన్సిల్ వారు, తగు చర్య తీసుకొనవలసినదిగా కమీషనరు గారిని కోరియున్నారు.

సదరు తీర్మానమును అనసరించి, లీజుదారులైన శ్రీ రామకృష్ణ సమితి వారిని వ్యక్తిగత విచారణకు ది.11-12-2014న ఆహ్వానించిన మీదట, సదరు రామకృష్ణ సమితి వారి ప్రతినిధులు హాజరై, లీజును కొనసాగించవలసినదిగాను కోరుతూ, వారిని ధార్మిక స్వఛ్చంద సంస్థ అని, లాభాపేక్ష లేకుండా ఉన్నత, నైతిక విలువలతో కూడిన విద్యను అతిపేద బలహీన వర్గాలకు అందజేస్తూన్నామని, వారు కూడా నగరపాలక సంస్థ మాదిరిగానే, పేద విద్యార్థులకు అందుబాటులో ఉండేవిధముగా విద్యాబోధన కొనసాగిస్తూన్నామని పేర్కొంటూ, వారిని యితర వాణిజ్య అవసరాలతో కూడిన లీజుల మాదిరిగా పరిగణించరాదని, తెలియజేస్తూ, మరియొక 25 సంవత్సరములపాటు లీజు కొనసాగించవలసినదిగా కోరినారు.

అందుమీదట, నగరపాలక సంస్థకు వర్తించే **AP Municipalities Receipts & Expenditure Rules, 1968** నందలి రూల్-12 మరియు తత్సంబంధముగా జారీచేయబడిన G.O.Ms.120 MA, dt.31-03-2011 మరియు G.O.Ms.No.56 MA, dt.05-02-2011 నందలి నిబంధనలను విశిదీకరించిన మీదట సదరు లీజుదారులు ఈ క్రింది విధముగా లీజుమొత్తములను

చెల్లించుటకుగాను అంగీకారము తెలిపియున్నారు.

| వరుస నెం. | స్కూలు పేరు | లీజుకాలము | సంవత్సరమునకు నిర్ణయించిన లీజు మొత్తము రూ. | తగ్గించవలసిన సంవత్సరపు లీజు మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1 | వివేకానంద సెంటినరీ పాఠశాల | డి.12-06-1977 నుండి డి.11-06-2002 | 400 | -- | కౌన్సిల్ తీర్మానము నెం.63, డి.27-04-1977 ప్రకారము. 25 సం.లు |
| | | డి.12-06-2002 నుండి డి.11-06-2005 | 4,000 | -- | కౌన్సిల్ తీర్మానము నెం.237, డి.15-10-2008 ప్రకారము. 3 సం.లు |
| | | డి.12-06-2005 నుండి డి.11-06-2008 | 5,333 | -- | కౌన్సిల్ తీర్మానము నెం.237, డి.15-10-2008 ప్రకారము. 3 సం.లు |
| | | డి.12-06-2008 నుండి డి.11-06-2011 | 7,111 | -- | కౌన్సిల్ తీర్మానము నెం.237, డి.15-10-2008 ప్రకారము. 3 సం.లు |
| | | డి.12-06-2011 నుండి డి.11-06-2014 | 1,50,000 | 15,000 | కౌన్సిల్ తీర్మానము నెం.75, డి.24-11-2010 ప్రకారము. 3 సం.లు |

పై పేర్కొనిన విధముగా చెల్లించుటకుగాను అంగీకరిస్తూ, లీజుదారులు శ్రీ రామకృష్ణ సమితి వారి తరపున కమీటి సెక్రటరీ గారిచే నోటరీ అఫడవిట్ దాఖలు చేయబడినది.

కనుక పై పేర్కొనిన విషయముల దృష్ట్యా మరియు సదరు రామకృష్ణ సమితి వారు నగరపాలక సంస్థ నిర్వహించుచున్న వివిధ పాఠశాలల మాదిరిగానే, పాఠాశాల నిర్వహించుచున్నందున, సదరు లీజును ప్రత్యేకముగా పరిగణిస్తూ, డి.12-06-2011 నుండి డి.11-06-2014 వరకు 3 సంవత్సరములకు, పై పట్టికలో పేర్కొనిన విధముగా లీజును కొనసాగింపును మంజూరు చేయుటకు మరియు అందులోనే పేర్కొనిన విధముగా అద్దె సవరణ చేయుటకు ప్రతిపాదిస్తూ తగు నిర్ణయము కొరకు, స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవబడినది.

(Rc.N5-45017/1976)

32/219- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో **ముక్కా వెంకట రమణ హైమవతి గార్ల కళ్యాణ మండపమును** శ్రీ వి.పరమేశ్వర రావు గారికి మొట్ట మొదటిసారిగా ది.17-05-2005 నుండి 3 సం.ల పాటు లీజుకిచ్చిన దరిమిల, 33 1/3% అద్దె పెంపుదలపై ది.19-08-2008 నుండి 18-08-2011 వరకు సంవత్సరమునకు అద్దె రూ.1,09,329/-లు చెల్లించు పద్ధతిపై, మరియొక 3 సం.లు లీజు పొడిగించుట జరిగినది. కానీ ది.19-08-2011 నుండి ది.18-08-2014 వరకు మార్కెట్ విలువ ఆధారముగా (@Rs.68.75 per Sq. ft.) సదరు అద్దెను రూ.2,08,313/-లుగా నిర్ణయించి, లీజు మరియొక 3 సం.లు పెంచుట జరిగినది. దానిపై సదరు లీజుదారుడు అభ్యంతరము తెలియచేయుచూ, నగరములోని అన్ని కళ్యాణ మండపములకు 33 1/3% అద్దె పెంపుదలపై లీజు కొనసాగింపు జరుగుచున్నదని అందుకు విరుద్ధముగా జరుగుచున్న విషయములో కోర్టులలో దావాలు దాఖలు చేసిన మీదట వారందరికి 33 1/3% అద్దె పెంపుదల అమలు చేసియున్నారని, కనుక తనకు కూడా అదే విధముగా 33 1/3% అద్దె పెంపుదలపై ది.19-08-2011 నుండి ది.18-08-2014 వరకు యిచ్చిన లీజుకాలమునకు అద్దె పెంపుదల అమలుచేయవలెనని, తదుపరి 3 సం.లు లీజుకాలము కూడా అదే దామాషాలో లీజు కొనసాగించవలసినదిగా కోరిన మీదట, సదరు విషయము పరిశీలించగా, నగరము నందుగల కళ్యాణమండపాలను యిందుతో జతచేయబడిన జాబితాలో పేర్కొనిన విధముగా 33 1/3 శాతము అద్దె పెంపుదల అమలు చేయబడి నందున, ప్రస్తుత ముక్కా వెంకట రమణ హైమవతి గార్ల కళ్యాణ మండపమునకు మాత్రమే మార్కెట్ విలువ ఆధారముగా అద్దె పెంపుదల చేయబడినందున, అర్జీదారుని విన్నపము సమంజసముగా వున్నందున, సదరు అర్జీదారుడు కోరిన విధముగా నగరములోని యితర కళ్యాణ మండపముల వారి విషయములో అమలుచేసిన విధముగానే, ది.19-08-2011 నుండి ది.18-08-2014 వరకు 33 1/3% అద్దె పెంపుదల అమలు చేసి, అనగా సంవత్సరపు అద్దె రూ.1,45,768లు చొప్పున సవరించుటకు మరియు సదరు లీజు 12 సం.ల లోపు ఉన్నందున (9 సం.లు పూర్తగును) ది.19-08-2014 నుండి ది.18-08-2017 వరకు 33 1/3% అద్దె పెంపుదలపై అనగా సం.నకు రూ.1,94,352/-లు అద్దెపై మరొక 3 సం.ల కాలము లీజు కొనసాగించుటకు మరియు సదరు కళ్యాణ మండపము నందు లీజుదారుడు రోజుకు ఒక ఫంక్షనుకు గరిష్టముగా రూ.1000/-లు అద్దె వసూలు చేసుకొను నిబంధనపై, తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎన్4-355 / 2005)

33/220- శాంతినగర్ పాయకాపురంలో శ్రీ శారదా విద్యాలయం పేరుతో స్కూలు ఏర్పాటు చేయు నిమిత్తం శ్రీ రామకృష్ణ సమితివారు నగరపాలక సంస్థకు చెందిన 1.22 సెంట్లు స్థలమును లీజుకు యివ్వవలసినదిగా కోరినందున ది 13-5-1981న గల కౌన్సిల్ తీర్మానము నెం.241 ప్రకారము 25 సంవత్సరముల కాలమునకు ఉచితముగా లీజుకు కేటాయించుట జరిగినది. శ్రీ రామకృష్ణ సమితి వారు సదరు స్థలములో స్కూలు నిర్మాణము చేసుకొని ది.01-06-1981 నుండి స్కూలు ప్రారంభించుట జరిగినది. లీజు కాలము ది.01-06-1981 నుండి ది.31-5-2006 వరకు 25 సంవత్సరములు అమలులో ఉన్నది. సదరు లీజు ప్రాంగణములో ఉన్న కట్టడములు శ్రీ రామకృష్ణ

సమితి వారు స్వంతముగా నిర్మించుట జరిగినది. లీజు కేవలం స్థలమునకు మాత్రమే యివ్వడమైనది.

శ్రీ శారదా విద్యాలయం పాఠశాలకు కేటాయించిన స్థలము ప్రస్తుత మార్కెట్ విలువ చాలా ఎక్కువగా ఉన్నప్పటికిని సదరు స్థలములో పాఠశాల నిర్వహించు చున్నందున ది.24-11-2010న స్థాయీ సంఘము వారి తీర్మాను నెం.75 ప్రకారము ఈ దిగువ తెలిపిన విధముగా లీజు కాలపరిమితిని పొడిగించుట జరిగినది.

| వరుస నెం. | స్కూలు పేరు | లీజుకాలము | సంవత్సరమునకు లీజు మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | శ్రీ శారదా విద్యాలయం | ది.1-6-2006 నుండి ది.31-5-2009 వరకు | రూ.2,50,000/- |
| | | ది.1-6-2009 నుండి ది.31-5-2012 వరకు | రూ.3,33,325/- |

సదరు లీజుదారుడు పెంచిన రేటు ప్రకారము అద్దె బకాయిలను అనగా ది.1-06-2006 నుండి చెల్లించుటలేదు. సదరు ప్రాంగణముపై ది.31-05-2014 నాటికి రూ.24,16,625/-లు అద్దె బకాయిలు చెల్లించవలసియున్నది. తదుపరి అనగా ది.1-06-2012 నుండి లీజు కూడా అమలులో లేదు.

యిట్టి పరిస్థితులలో 25 సంవత్సరముల లీజుకాలము ముగిసిన అన్ని లీజులను ఖాళీ చేయించి, ఆక్షన్ నిర్వహించవలసినదిగా ఆదేశిస్తూ, G.O.No.120, తేది 31-3-2011న ఉత్తర్వులు జారీ చేసినారు. అంతేగాక, 25 సంవత్సరములు లీజు కాలపరిమితి పూర్తి అయిన లీజు ప్రాంతములకు తదుపరి లీజు కొనసాగింపు విషయముపై ప్రభుత్వమువారికి ఎటువంటి ప్రతిపాదనలు పంపరాదని స్పష్టముగా ఆదేశించియున్నారు.

సదరు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము శ్రీ రామకృష్ణ సమితి వారికి లీజుకు ఇచ్చిన స్థలము 25 సంవత్సరములు దాటినందున సదరు విషయమును స్థాయీ సంఘము వారి ముందుంచగా ది.28-2-2014న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1642 నందు శ్రీ శారదా విద్యాలయం వారికి లీజుకు యిచ్చిన స్థలమును తిరిగి స్వాదీనము చేసుకొనవలసినదిగా తీర్మానము చేయుట జరిగినది.

సదరు తీర్మానమును అనసరించి, చర్యలు తీసుకొనుటకు ముందుగా సదరు లీజుదారుల నుండి అనేక పర్యాయములు వచ్చిన అర్జీలను పురస్కరించుకొని మరియు సదరు లీజు స్థలము పాఠశాల నిర్వహణ కొరకై, మరియు పేదలకు అందుబాటులో ఉండే విధముగా ప్రభుత్వ పాఠశాలలు మాదిరిగానే నిర్వహించబడుచున్నందున, సదరు పాఠశాలకు ప్రభుత్వము వారి గ్రాంటు కూడా అందుచున్నందున, వారి అర్జీలపై తగిన చర్య తీసుకొనుటకుగాను ది.06-08-2014న సదరు లీజుదారులైన శ్రీ రామకృష్ణ సమితి వారిని వ్యక్తిగత విచారణకు హాజరుకావలసినదిగా తెలెయజేయుట జరిగినది. కాని, అదే రోజున కౌన్సిల్ సమావేశము నిర్వహించినందున సదరు వ్యక్తిగత విచారణ వాయిదా వేయబడినది.

ది.06-08-2014న జరిగిన కౌన్సిల్ సమావేశము నందే సదరు పై పేర్కొన్న స్కూల్ వారికి లీజు కొనసాగించవలసినదిగా ప్రతిపాదిస్తూ, శ్రీ పిన్నంరాజు త్రిమూర్తిరాజు, 46వ వార్డు మెంబర్ వారిచే అంశము ప్రవేశపెట్టబడిన మీదట, కౌన్సిల్ వారు, తగు చర్య తీసుకొనవలసినదిగా కమీషనరు గారిని కోరియున్నారు.

సదరు తీర్మానమును అనసరించి, లీజుదారులైన శ్రీ రామకృష్ణ సమితి వారిని వ్యక్తిగత విచారణకు ది.11-12-2014న ఆహ్వానించిన మీదట, సదరు రామకృష్ణ సమితి వారి ప్రతినిధులు హాజరై, లీజును కొనసాగించవలసినదిగాను కోరుతూ, వారిని ధార్మిక స్వచ్ఛంద సంస్థ అని, లాభాపేక్ష లేకుండా ఉన్నత, నైతిక విలువలతో కూడిన విద్యను అతిపేద బలహీన వర్గాలకు అందజేస్తున్నామని, వారు కూడా నగరపాలక సంస్థ మాదిరిగానే, పేద విద్యార్థులకు అందుబాటులో ఉండేవిధముగా విద్యాబోధన కొనసాగిస్తున్నామని పేర్కొంటూ, వారిని యితర వాణిజ్య అవసరాలతో కూడిన లీజుల మాదిరిగా పరిగణించరాదని, తెలియజేస్తూ, మరియొక 25 సంవత్సరములపాటు లీజు కొనసాగించవలసినదిగా కోరినారు.

అందుమీదట, నగరపాలక సంస్థకు వర్తించే **AP Municipalities Receipts & Expenditure Rules, 1968** నందలి రూల్-12 మరియు తత్సంబంధముగా జారీచేయబడిన G.O.Ms.120 MA, dt.31-03-2011 మరియు G.O.Ms.No.56 MA, dt.05-02-2011 నందలి నిబంధనలను విశిదీకరించిన మీదట సదరు లీజుదారులు ఈ క్రింది విధముగా లీజుమొత్తములను చెల్లించుటకుగాను అంగీకారము తెలిపియున్నారు.

| **వరుస నెం.** | **స్కూలు పేరు** | **లీజుకాలము** | **సంవత్సరమునకు నిర్ణయించిన లీజు మొత్తము రూ.** | **తగ్గించవలసిన సంవత్సరపు లీజు మొత్తము రూ.** | **రిమార్కులు** |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ శారదా విద్యాలయం | ది.01-06-1981 నుండి ది.31-05-2006 | ఉచితము | -- | కౌన్సిల్ తీర్మానము నెం.241, ది.13-05-1981 ప్రకారము. |
| | | ది.1-6-2006 నుండి ది.31-5-2009 | 2,50,000/- | 5,333/- | 25 సం.లు ముగిసిన తదుపరి మొదటిసారిగా లీజు నిర్ణయము. |
| | | ది.1-6-2009 నుండి ది.31-5-2012 | 3,33,325/- | 7,111/- | తదుపరి లీజు కొనసాగింపునకుగాను 33 1/3% పెంపుదల అమలు. |
| | | ది.1-6-2012 నుండి ది.31-5-2015 | No | 15,000/- | తదుపరి లీజు కొనసాగింపునకుగాను 33 1/3% పెంపుదలపై ప్రతిపాదన. |

పై పేర్కొనిన విధముగా చెల్లించుటకుగాను అంగీకరిస్తూ, లీజుదారులు శ్రీ రామకృష్ణ సమితి వారి తరపున కమీటి సెక్రటరీ గారిచే నోటరీ అఫడవిట్ దాఖలు చేయబడినది.

కనుక పై పేర్కొనిన విషయముల దృష్ట్యా మరియు సదరు రామకృష్ణ సమితి వారు నగరపాలక సంస్థ నిర్వహించుచున్న వివిధ పాఠశాలల మాదిరిగానే, పాఠాశాల నిర్వహించుచున్నందున, సదరు లీజును ప్రత్యేకముగా పరిగణిస్తూ, ది.01-06-2006 నుండి ది.31-5-2015 వరకు, ప్రతి 3 సంవత్సరములకు, పై పట్టికలో పేర్కొనిన

విధముగా లీజును కొనసాగింపును మంజూరు చేయుటకు మరియు అందులోనే పేర్కొనిన విధముగా అద్దె సవరణ చేయుటకు ప్రతిపాదిస్తూ తగు నిర్ణయము కొరకు, స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

**(Rc.N5-45017/1976)**

34/221- శ్రీ యన్.వి.వసంతరావు, ఫౌంటెన్ క్లీనరు వారు తన అర్జీనందు వారికి ట్రీట్‌మెంట్ "HAEMO DIALYSIS" చికిత్స నిమిత్తము సన్‌రైజ్ హాస్పిటల్స్, విజయవాడ నందు ది.14-12-2013 నుండి ది.12-04-2014 వరకు హాస్పటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.49,724/- రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హస్పిటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హస్పిటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.860/MR/G6II/13, Dt.23-09-2014 నందు శ్రీ యన్.వి.వసంతరావు, ఫౌంటెన్ క్లీనరుకు రూ.43,741/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిపార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.43,741/-లను (నలభై మూడు వేల ఏడు వందల నలభై ఒక రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ యన్.వి.వసంతరావు, ఫౌంటెన్ క్లీనరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C3-134757/2014).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## పుర పరిపాలనా శాఖ

నుండి
శ్రీ జి. నాగరాజు, బి.ఏ.,
అదనపు కమీషనర్ (జనరల్)
మరియు సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

తేది: 23-12-2014

ఆర్యా / ఆర్యాణి,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘుము సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

<<>>

ది.22-12-2014 సోమవారము ఉదయం గం.11.00లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

నకలు: డిప్యూటీ మేయరు గారికి.
,, : అందరు అధికారులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.22-12-2014న ఉదయం గం.11.00లకు జరిగిన**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | | |
|---|---|---|
| 1/188 | - | ధృవీకరించడమైనది. |
| 2/189 నుండి 4/191 వరకు | - | ఆమోదించడమైనది. |
| 5/192 | - | పరిశీలనార్థమై వాయిదా వేయడమైనది. |
| 6/193 | -- | ఆమోదించడమైనది. |
| 7/194 నుండి 17/204 వరకు | -- | ఆమోదించడమైనది. |
| 18/205 | -- | ఆమోదించడమైనది. |

| **అదనపు ఎజెండా అంశములపై తీర్మానములు** | | |
|---|---|---|
| 19/206 | -- | ఆమోదించడమైనది. |
| 20/207 నుండి 30/217 వరకు | -- | ఆమోదించడమైనది. |
| 31/218 | -- | ఆమోదించడమైనది. |
| 32/219 | -- | ఆఫీసు వారు నిర్ణయించిన అద్దెను వసూలు చేయుటకు మరియు కాల పరిమితి ముగిసినందున, గుడ్‌విల్ నిర్ణయించి టెండర్లు పిలుచుటకు తీర్మానించడమైనది. |
| 33/220 మరియు 34/221 | -- | ఆమోదించడమైనది. |

సం./- జి.నాగరాజు,
అదనపు కమీషనర్ (జనరల్)
మరియు సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు స్థాయీ సంఘ ఛైర్మన్,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

// నకలు //

ఎజెండాలోని 18/205వ అంశమునకు అనుబంధము:-

విజయవాడ నగరపాలక సంస్థ

ది.01-11-2014 నుండి 30-11-2014వ తేదితో ముగియు మాసాంతరపు జమా ఖర్చుల వివరములు

| వివరములు | 01-11-2014 నాటి ప్రారంబ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 30-11-2014 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ | 222282593 | 195508638 | 417791231 | 301769544 | 116021687 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 8161283 | 0 | 8161283 | 0 | 8161283 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 39606748 | 158133294 | 197740042 | 64192416 | 133547626 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 6285816 | 0 | 6285816 | 0 | 6285816 |
| **3) ఇతరఫండ్లు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 43409536 | 0 | 43409536 | 0 | 43409536 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 311726454 | 0 | 311726454 | 65085883 | 246640571 |
| c) ఎడ్యుకేషను ఫండ్స్ | 9587207 | 0 | 9587207 | 0 | 9587207 |
| d) ఐఎల్‌సియస్‌ఫండ్స్ | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 953225 | 1500000 | 2453225 | 1147927 | 1305298 |
| f) ఎస్‌జెఎస్‌ఆర్‌వై ఫండ్స్ | 30532441 | 0 | 30532441 | 0 | 30532441 |
| g) పావలా వడ్డీ | 10402425 | 0 | 10402425 | 0 | 10402425 |
| h)బాలికా సమృదియోజనా | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) రాజీవ్ పల్లెబాట | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) రే | 244572 | 0 | 244572 | 0 | 244572 |
| k) ఎసిడిపి | 5922287 | 1768075 | 7690362 | 1687508 | 6002854 |
| l) రోడ్ల గ్రాంట్ | 52304103 | 0 | 52304103 | 0 | 52304103 |
| m)స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 47556762 | 0 | 47556762 | 715503 | 46841259 |

| ది.01-11-2014 నుండి ది.30-11-2014వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| **జమలు** | మొత్తం |
| ట్యాక్సులు | 26932860 |
| ఇతర పన్నులు | 109575778 |
| స్టాంపు డ్యూటీ | 59000000 |
| **మొత్తం రూ.** | **195508638** |
| **ఖర్చులు** | |
| **ఎస్టాబ్లిష్‌మెంట్** | |
| ఉద్యోగుల జీత భత్యములు | 60898963 |
| టైం స్కేల్ ఎన్.యం.ఆర్.శాలరీస్ | 2373168 |
| స్కూల్ కంటెంజెంట్ వేతనములు | 372389 |
| పెన్షనర్ల ఖర్చులు | 23426034 |
| **పరిపాలన మరియు నిర్వాహణ ఖర్చు** | |
| డ్వాక్వా ఉద్యోగుల వేతనములు | 38669579 |
| కాంట్రాక్టు ఉద్యోగుల వేతనములు | 3193560 |
| కాంట్రాక్టు లేబర్ బిల్లులు | 3773556 |
| రిటైర్డు ఉద్యోగుల బెనిఫిట్స్ | 2725804 |
| ఇ.యస్.ఐ. | 1671678 |
| ఇ.పి.యఫ్ | 6616335 |
| ఇన్‌కమ్ ట్యాక్సు | 883907 |
| వ్యాట్ | 625457 |
| లేబర్ సెస్సు | 74910 |
| క్యాపి..చార్జీలు | 40591 |
| అద్దె వాహనముల చార్జీలు | 479975 |
| ఆయిల్ బిల్స్ | 3603485 |
| ఫోన్ బిల్సు | 307380 |
| స్టేషనరీ ఖర్చులు | 430075 |
| వాహనముల ఇన్సూరెన్సు చార్జీలు | 260530 |
| వెహికల్ డిపో బిల్లులు | 3820794 |
| పిఆర్ఓ సెక్షన్ బిల్లులు | 232923 |
| ఉద్యోగుల సర్వీసు రికవరీలు | 2020764 |
| వాయిస్ సెక్షన్ బిల్లులు | 146155 |
| లీగల్ చార్జీలు | 400754 |
| కాంట్రాక్టు వర్కు బిల్లులు | 21350286 |
| మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు | 437100 |
| ట్రావిలింగ్ చార్జీలు | 22100 |
| గౌరవ మేయరు, డిప్యూటీ మేయరు మరియు కార్పోరేటర్లు యొక్క గౌరవ వేతనములు | 284523 |
| ఏ.పి.యస్.పి.డి.సి. డెవలప్‌మెంట్ చార్జీలు | 26550 |
| ఎల్.టి.సి.సి.హెచ్.టి.సి.సి చార్జీలు | 26402419 |
| రియల్ ఎనర్జీ | 2448349 |
| న్యూస్ పేపర్ బిల్సు | 28234 |
| సర్వీసు ట్యాక్సు | 2869117 |
| హెల్త్ సెక్షన్ బిల్సు | 343745 |
| ఎడ్యూకేషన్ బిల్సు | 35000 |
| ఏ.డి.హెచ్ సెక్షన్ బిల్సు | 25939 |
| ట్రాన్స్ ఆఫ్ బిల్సు | 1500000 |
| యు.బి.ఐ టరమ్ లోన్ | 24755000 |
| హడ్కో లోన్ | 64192416 |
| **మొత్తం రూ.** | **301769544** |

సం./- యం.వి. ప్రసాద్,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.